# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 249 | హైదరాబాద్ | ఆదివారం | 23- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# సవాళ్ల సవారీ..
# బయటకొచ్చేనా గులాబీ అధిపతి..!

- నిన్నటిదాకా కూతురి కేసుతో సతమతం
- నేడు ఈ రేస్‌లో కొడుకుతో అయోమయం
- అటు విద్యుత్, కాళేశ్వరం కమిషన్లతో గుబులు
- ఇటు కాక రేపుతున్న పొలిటికల్ సెగలు
- ఫాంహౌజ్‌ను దాటి కేసీఆర్ బయటకొస్తారా?
- పార్టీని నడిపించే బాధ్యత చేపడతారా?
- లీడర్లకు, కేడర్‌కు భరోసా కల్పిస్తారా?
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫ్యూచర్ ఏంటి?



**హైదరాబాద్ డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వరుస ఇబ్బందులను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాళ్లతో సవారీ అనివార్యంగా మారింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కూతురు కవిత బెయిల్‌పై వచ్చిందన్న సంతోషం ఎంతోసేపు నిలవకముందే ఫార్ములా ఈ %-% రేస్ కేసులో కొడుకు కేటీఆర్‌కు చిక్కులు మొదలు కావడంతో ఇబ్బందుల్లో పడ్డారు. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌తో అరెస్టు కాకుండా హైకోర్టు నుంచి పది రోజుల రిలీఫ్ లభించినా ఈడీ ఎంటర్ కావడంతో ఏ రోజు ఏమవుతుందో తెలియని అయోమయం ఆ కుటుంబాన్ని, పార్టీ లీడర్లను వెంటాడుతున్నది.ప్రజా సమస్యలను టేకప్ చేసి క్షేత్రస్థాయిలో యాక్టివ్ అవుతున్న సమయంలోనే కేటీఆర్‌ను కేసులు నమోదు కావడంతో కేడర్ డీమోరల్ కాకుండా చూసుకోవడం కేసీఆర్‌కు ఇప్పుడు పెద్ద సవాల్. ఏడాదికి పైగా ఫాంహౌజ్‌కే పరిమితమైన ఆయన, తాజా పరిణామాల నేపథ్యంలో బయటకొస్తారా? పార్టీ యాక్టివిటీస్‌పై దృష్టి పెడతారా? లీడర్లకు, కేడర్‌కు దిశానిర్దేశం చేస్తారా? స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీస స్థాయిలోనైనా సీట్లను గెల్చుకుని పార్టీని గౌరవప్రదమైన స్థానంలో ఉండేలా చూస్తారా? లేదంటే హరీశ్ రావు, కవితకు బాధ్యతలు అప్పజెప్పి మరికొంతకాలం రిలాక్స్ మూడ్‌లోనే ఉంటారా? ఇలా అనేక రకాల చర్చలు మొదలయ్యాయి. మరోవైపు విద్యుత్ కమిషన్ రిపోర్టుపై రాష్ట్ర మంత్రివర్గం తీసుకునే నిర్ణయంతో కేసీఆర్ పట్ల ప్రభుత్వం ఎలాంటి వైఖరి తీసుకుంటుందనేది కూడా పార్టీ కేడర్‌లో అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నది.

### ఈడీ అరెస్ట్ చేస్తే?

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తుంటి ఎముక గాయంతో కొన్ని నెలల పాటు ట్రీట్‌మెంట్, రెస్టుకు కేసీఆర్ పరిమితమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సమయంలో కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టయి 5 నెలలకు పైగా తీహార్ జైల్లో ఉండడంతో దానిమీద ఏమీ మాట్లాడకుండా సైలెంట్‌గా ఉండిపోయారు. ఒక్క ఎంపీ స్థానాన్ని కూడా బీఆర్ఎస్ గెల్చుకోలేకపోవడంతో పార్టీ కేడర్ నిరుత్సాహానికి గురైంది. కవిత బెయిల్‌పై విడుదలైన తర్వాత ఆ కుటుంబంలో సంతోషం నెలకొన్నా ఇప్పుడు ఏసీబీ, ఈడీ కేసుల్లో కొడుకు కేటీఆర్ చిక్కుకోవడంతో కేసీఆర్ పాత్ర పార్టీలో చర్చనీయాంశంగా మారింది.కేటీఆర్‌ను అరెస్టు చేయడంపై ఆ మిగతా 2లో..

# రాష్ట్రాభివృద్ధికి
# వెన్నుముక సింగరేణి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..

2 లో



### అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది
## కాంగ్రెస్ పార్టీయేనా?: కిషన్ రెడ్డి

- హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై దాడి
- రాళ్లు విసిరి, పూలకుండీలు ధ్వంసం చేసిన విద్యార్థి జేఏసీ నేతలు
- కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి ఇదే నిదర్శనమన్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్ డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై విద్యార్థి సంఘాల నేతలు రాళ్ల దాడికి పాల్పడడం పట్ల కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ నివాసంపై రాళ్లదాడి ఘటన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శాంతిభద్రతలు దిగ్భ్రాంతికర రీతిలో క్షీణించాయన్న వాస్తవాన్ని ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు. పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడంలోనూ, వారికి రక్షణ కల్పించడంలోనూ పాలకుల అసమర్థత ప్రతిఫలిస్తోందని విమర్శించారు. నటులను, చిత్రపరిశ్రమను టార్గెట్ మిగతా 2లో...

# అల్లు అర్జున్ ఇంటిపై దాడి..
# సీఎం రేవంత్ రియాక్షన్ ఇదే

**హైదరాబాద్ డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సినీ ప్రముఖుల ఇంటిపై దాడిని ఖండిస్తున్నానని ట్విట్టర్ వేదికగా తెలిపారు. స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై కొందరు వ్యక్తులు చేసిన దాడిని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. దేశంలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందేనని రాష్ట్ర డిజిపిని ఆదేశించారు.ట్విట్టర్ లో "సినీ ప్రముఖుల ఇళ్ల పై దాడి ఘటనను ఖండిస్తున్నాను. శాంతి భద్రతల మిగతా 2లో...



# అల్లు అర్జున్ ఎపిసోడ్..
# బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బాసటగా నిలిచారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సంధ్యా థియేటర్ ఘటనలో మహిళ మరణాన్ని ప్రతి ఒక్కరూ ఖండించారని అన్నారు. శ్రీతేజ్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడంతోపాటు అందరూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచారని చెప్పారు. సమస్య ముగిసిన తర్వాత మిగతా 2లో...



### పర్భాని హింసాకాండ బాధితులను
## పరామర్శించనున్న రాహుల్



**ముంబై డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

మహారాష్ట్రలో ఇటీవల హింసాకాండ చెలరేగిన పర్భాని లో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారంనాడు పర్యటించనున్నారు. పర్భాని హింసాకాండలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు వ్యక్తుల కుటుంబాలను రాహుల్ పరామర్శిస్తారు. పర్భాని రైల్వే స్టేషన్ వెలుపల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రతిరూపాన్ని కొందరు దుండగలు ధ్వంసం చేయడంతో డిసెంబర్ 10వ తేదీ సాయంత్రం భారీ నిరసనలు వ్యక్తమయ్యారు. ఈ క్రమంలో రెచ్చిపోయిన ఆందోళనకారులు పలు వాహనాలను ధ్వంసం చేశారు. అంబేద్కర్‌వాది సోమ్‌నాథ్ సూర్యవంశీ, విజయ్ వాకొడే అనే ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లకు సంబధించి 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు. సోమ్‌నాథ్ సూర్యవంశీ పోలీస్ కస్టడీలో మరణించినట్టు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అసెంబ్లీలో తోసిపుచ్చారు. పోలీసు కస్టడీలో తనను వేధించలేదని సూర్యవంశి స్వయంగా మెజిస్ట్రేట్ వాంగ్మూలంలో చెప్పాడని, చిత్రహింసలు పెట్టారనే సాక్ష్యాలు కూడా సీసీటీవీ ఫుటేజ్‌లో ఎక్కడా లేవని మిగతా 2లో..

# ముఖ్యమంత్రికి అల్లు అర్జున్
# వెంటనే క్షమాపణ చెప్పాలి: మంత్రి కోమటిరెడ్డి

2 లో



- నిన్న ప్రెస్ మీట్ పెట్టిన అల్లు అర్జున్
- అల్లు అర్జున్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని స్పష్టీకరణ

# నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్‌గా తీర్చిదిద్దాలి

- పీ.హెచ్.సీ, ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లకు ప్రారంభోత్సవాలు
- వచ్చే ఉగాది నాటికి పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని ఆదేశం
- సేవా భావంతో పనిచేస్తూ సర్కారీ వైద్యం పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని డాక్టర్లకు ఉద్బోధ

**నిజామాబాద్ డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్యం



అందిస్తూ నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్ గా తీర్చిదిద్దాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యాధికారులకు హితవు పలికారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 38.75 కోట్ల వ్యయంతో నూతనంగా మిగతా 2లో..

### అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు
## దరఖాస్తు చేస్తే తిరస్కరించాం: సీపీ

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సీపీ ప్రెస్ మీట్
- అల్లు అర్జున్ ఫ్యాన్స్‌కు అభివాదం చేస్తూ వెళుతున్న వీడియో విడుదల
- ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడం లేదా అంటూ సీపీ వ్యాఖ్యలు



**హైదరాబాద్ డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పందించారు. అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తాము తిరస్కరించామని చెప్పారు. అయితే, అనుమతి లేదన్న విషయాన్ని థియేటర్ వాళ్లు అల్లు అర్జున్ కు చెప్పారో, లేదో తెలియదని మిగతా 2లో...

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచేయంత వరకు పోరాడుదాం

## - ఆర్.జనార్ధన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గద్వాల,డిసెంబర్22(ప్రజా క్షేత్రం):

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టి యు) జోగులాంబ గద్వాల జిల్లా 4వ మహాసభలు జిల్లా కేంద్రంలో జమ్మిచేడు కార్తీక్ అధ్యక్షతన జరిగింది.మహాసభలకు ముందు సంఘం జెండాను గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు ఎగరవేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ లు 12790 ఉండగా, వర్కర్ లు 52,000 పైగా ఉన్నారని వీరిని గత ప్రభుత్వం విస్మరించిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను గుర్తించి వేతనాలను 26 వేలకు పెంచాలని అన్నారు.శ్రమకు తగిన వేతనాలు చెల్లించకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నరని అన్నారు.మల్టీపర్పస్ పేరుతో నైపుణ్యత లేని వారితో పనులు చేయిస్తూ అనేక ప్రమాదలు జరుగుతున్నాయని






దీనితో చనిపోయిన బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డారనీ ఆవేదన వ్యక్తం చేశారు.కేటగిరీల వారీగా పనిని కేటాయించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పని భారం తగ్గించాలని ,రక్షణ పరికారాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 25 లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమాను అందరికీ వర్తింపచేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రతినెల చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 27, 28 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జె ఎ సి ఆధ్వర్యంలో జరిగే టోకెన్ సమ్మె లో గద్వాల జిల్లాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంట నాగయ్య, సీపీఐ (ఎం. ఎల్)న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఇక్బాల్ పాషా, గ్రామపంచాయతీ వర్కర్ జిల్లా అధ్యక్షుడు మధు %ూణూాఖ% జిల్లా అధ్యక్షులు హాలింపాష వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, గంజిపేట కోళ్ల అంజి,శ్రీనివాస్, బజరమ్మ,తిమ్మప్ప,దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి..
## సీఎం రేవంత్ రియాక్షన్ ఇదే

మెదటిపేజీ తరువాయి

విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీసు కమిషనర్ ను ఆదేశిస్తున్నాను. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి.” తెలిపారు.

### సినీ ప్రముఖుల ఇళ్ల పై దాడి ఘటనను ఖండిస్తున్నాను.

శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీసు కమిషనర్ ను ఆదేశిస్తున్నాను. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు.

## అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది
## కాంగ్రెస్ పార్టీయేనా?: కిషన్ రెడ్డి

మెదటిపేజీ తరువాయి

చేయడం అనేది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనిపిస్తున్న ప్రమాదకర ధోరణి అని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది కాంగ్రెస్ పార్టీయేనా? ఇది కాంగ్రెస్ ప్రోత్సాహంతో జరిగిన దాడేనా? అని సందేహం వెలిబుచ్చారు. ఈ మేరకు దాడి వీడియోను కూడా కిషన్ రెడ్డి పంచుకున్నారు.

## పర్భాని హింసాకాండ బాధితులను
## పరామర్శించనున్న రాహుల్

మెదటిపేజీ తరువాయి

తెలిపారు. పర్భాని హింసాకాండపై న్యాయ విచారణకు ఆదేశించినట్టు చెప్పారు.పర్భానికి రాహుల్ రానుండటంపై బీజేపీ విమర్శలు గుప్పించింది. ఇదంతా ఒక డ్రామా అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బవాంకులే అన్నారు. ఇలాంటి డ్రామాలకు బదులు తన చర్యలతో సమాజానికి ప్రయోజనం చేకూర్చే పనులు చేస్తే బాగుంటుందన్నారు.
సమాజం లోని అన్ని కమ్యూనిటీలను కలుపుకొని బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నాయని చెప్పారు. కాగా, పార్లమెంటు వెలుపల బాహాబాహీ జరిగితే పట్టించుకోని రాహుల్ ప్రత్యేక విమానంలో ఇక్కడకు రానుండటాన్ని శివసేన నేత షైనా ఎన్‌సీ ప్రశ్నించారు. రాహుల్ కపటత్వాన్ని ప్రజలు అర్థం చేసుకోగలరని అన్నారు. పర్భా నీ హింసకాండపై తాము ఎలాంటి రాజకీయాలు చేయడం లేదని, సోమనాథ్ సూర్యవంశీ, ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని తెలిపారు.

## చెన్నై ఎగ్మోర్ రైలులో మంటలు..
### - గద్వాల స్టేషన్‌లో నిలిపివేత



గద్వాల డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):

గద్వాల రైల్వేస్టేషన్‌లో చెన్నై ఎగ్మోర్ రైలును అధికారులు నిలిపివేశారు. అకస్మాత్తుగా రైలు ఎక్స్‌ప్రెస్ బోగీలో నుంచి దట్టంగా పొగలు వ్యాపించాయి. దాంతో అధికారులు వెంటనే రైలును ఆపి.. ప్రయాణికులను దింపివేశారు. కాచిగూడ నుంచి చెన్నైకి బయలుదేరిన రైలులో మంటలు చెలరేగాయి. ఎక్స్‌ప్రెస్ రైలులోని ఎనిమిదో నెంబర్ ఏసీ బోగిలో పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక కేకలు వేశారు. ఆ తర్వాత అధికారులు ప్రయాణికులను బోగీల నుంచి ప్రయాణికులను దింపారు. అసలు రైలులో పొగలు రావడానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం అధికారులు ఘటనపై విచారణ జరుపుతున్నారు.

# సవాళ్ల సవారీ..
# బయటకొచ్చేనా గులాబీ అధిపతి..!

మెదటిపేజీ తరువాయి

పార్టీ నేతల్లో ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. కేసును ఏసీబీతో పాటు ఈడీ కూడా విచారణ చేస్తున్నందున మొత్తానికే ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కోర్టును ఆశ్రయించారు. అరెస్టు నుంచి పూర్తి రిలీఫ్ లభిస్తుందని పార్టీ లీడర్లు భావించారు. కానీ, హైకోర్టు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసి ఏసీబీ అరెస్టు చేయకుండా ఉపశమనం కల్పించింది. కానీ, ఈడీ అరెస్టు చేస్తే, అనే ఆందోళన మాత్రం లీడర్లు, కేడర్‌లో కంటిన్యూ అవుతున్నది.

### కేసీఆర్ బయటకొస్తారా?

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న కేటీఆర్ అరెస్టయితే ప్రెసిడెంట్‌గా కేసీఆర్ యాక్టివ్ రోల్ పోషిస్తారా? లేక హరీశ్ రావు, కవితను రంగంలోకి దించుతారా? అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ అయింది. ఇప్పటికే కవితపై ఢిల్లీ లిక్కర్ కేసు ముద్ర ఉండడంతో ఆమెను తప్పించి హరీశ్ రావుకు బాధ్యతలు అప్పజెప్తారా? అదే జరిగితే పార్టీలో ఆయన మరింత బలపడతారా? ఇలాంటి పరిణామం జరగకుండా నేరుగా ఆయనే లీడ్ రోల్ తీసుకుంటారా? లాంటి ఎన్నో ప్రశ్నలు వినిపిస్తున్నా అధినేత నుంచి క్లారిటీ లేకపోవడంతో రాష్ట్ర స్థాయి లీడర్లలో డైలమా నెలకొన్నది.ఒకవైపు చత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లతో పాటు భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలోనే జస్టిస్ మదన్ బీ లోకూర్ నేతృత్వంలోని పవర్ ఎంక్వయిరీ కమిషన్ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీన్ని మంత్రివర్గం చర్చించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే ఆందోళన కొనసాగుతున్నది. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఒక్కరొక్కరుగా కేసుల్లో చిక్కుకోవడంతో పార్టీని నడిపించే అంశం చర్చనీయాంశంగా మారింది.

### ముంచుకొస్తున్న స్థానిక ఎన్నికలు

ఇంకోవైపు జనవరి చివరిలో లేదా ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించే నాటికి బీఆర్ఎస్ నేతలపై చర్యలు ఎలాంటి రూపం తీసుకుంటాయన్నది కూడా గులాబీ పార్టీలో గుసగుసల స్థాయిలో వినిపిస్తున్నాయి. ఇప్పటికే పార్టీ ప్రతిష్ట మసక బారడంతో కనీసం స్థానిక ఎన్నికల్లో కొన్ని పదవులైనా దక్కించుకుని గౌరవాన్ని నిలబెట్టుకుని పార్టీ ఉనికిని కాపాడుకోవాలన్నది నాయకత్వం ఉద్దేశం. కానీ, కవితపై ఉన్న ఢిల్లీ లిక్కర్ కేసు ముద్ర, కేటీఆర్‌పై ఈ %-% రేస్ కేసు, కేసీఆర్‌పై విద్యుత్ కమిషన్ రిపోర్టు తదనంతరం చర్యలు, హరీశ్ రావుకు బాధ్యతలు అప్పగిస్తే హీరోగా మారుతారనే అనుమానం.ఇవన్నీ కేసీఆర్‌ను మానసికంగా టెన్షన్‌లో పడేస్తున్నాయి. మౌనాన్ని వీడి కేసీఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదే ఇప్పుడు లీడర్లకు, కేడర్‌కు ఆసక్తికరంగా మారింది. కీలకమైన ఈ క్లిష్ట సమయంలో వలసలను కాంగ్రెస్ మరింతగా వేగవంతం చేస్తే నిరుత్సాహంలో ఉన్న ఎమ్మెల్యేలను నిలబెట్టుకోవడం కూడా కీలకంగా మారనున్నది. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు.రానున్న రోజుల్లో ఇంకెంతమంది ఇలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియని అయోమయం బీఆర్ఎస్‌లో నెలకొన్నది. కీలక నేతలే టచ్‌లో ఉన్నారంటూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఇటీవలే వ్యాఖ్యానించారు. ఏడాది కాలంగా పెదవి విప్పకుండా సైలెంట్ గా ఉన్న కేసీఆర్ ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది కీలకం. కేటీఆర్ అరెస్ట్ జరిగితే ఆ షాక్ నుంచి లీడర్లను, కేడర్‌ను సేవ్ చేసుకోవడం అన్నింటికంటే ప్రధానం

# సినిమాను తలపించేలా ఆటో డ్రైవర్ హత్య




హైదరాబాద్, డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):

సినిమాను తలపించేలా దంపతులు ఆటో డ్రైవర్ ను హత్య చేశారు. ఆటో డ్రైవర్ ను హత్య చేసిన ఘటనలో దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చందిన ఓ వ్యక్తి తన భార్య, కుతూరుతో కలిసి నగరంలోని జగద్గిరిగుట్టలో కారు డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. నిజాంపేటకు చెందిన ఆటో డ్రైవర్ కుమార్ ఏడో తరగతి చదువుతున్న తన కుతూరిని కిడ్నాప్ చేసి యూసఫ్ గుడ్ లో ఓ గదిలో బంధించిన లైంగిక దాడికి యత్నించాడు. దీంతో ఆ బాలిక కుమార్ నుంచి తప్పించుకుని పారిపోతుంటే బాలనగర్ పోలీసులకు కనిపించింది. బాలికను పట్టుకొని విచారింగా, అనాథనని చెప్పడంతో ఆమెను ప్రత్యేక శిబిరానికి తరలించారు. మరో వైపు బాలిక ఆచూకీ కోసం తల్లిదండ్రులు ఎంత వెతిక్కిన దొరకలేదు. కొవిడ్ సమయంలో ఆన్ లైన్ క్లాస్ ల కోసం కొనుగోలు చేసిన బాలిక లాప్ టాప్ ను పరిశీలించడంతో స్నాప్ చాట్ లో ఒక ఫోన్ నంబర్ కనిపించింది. అది ఆటో డ్రైవర్ కుమార్ ది అని గుర్తించారు. కుమార్తెను కిడ్నాప్ చేశాడనే అనుమానంతో ఆటో డ్రైవర్ కుమార్ కు భార్యతో కలిసి స్నాప్ చాట్ ద్వారా హనీట్రాప్ చేశారు. హనీట్రాప్ చేసి కుమార్ ను బాలిక తల్లిదండ్రులు మియాపూర్ కు రప్పించారు. ఆటో డ్రైవర్ మియాపూర్ రాగానే తల్లిదండ్రులు బాలిక తన నుంచి తప్పించుకోని పారిపోయిందని చెప్పడంతో తీవ్రంగా అతనిపై దాడి చేశారు. దీంతో ఆటో డ్రైవర్ అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. ఆటో డ్రైవర్ ను కారులో ఎక్కించుకోని సూర్యాపేటలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బండరాయికి కాళ్లు చేతులు కట్టేసి సాగర్ కాలువలో విసిరేశారు. దీతో ఆటో డ్రైవర్ కుమార్ మృతి చెందాడు. ఈ ఘటన 2023 మార్చిలో బోరబండ పోలీస్ స్టేషన్ లో కుమార్ కుటుంబ సభ్యులు కేసు నమోదు చేశారు. తర్వాత కారు డ్రైవర్ కుమార్తె తల్లిదండ్రుల వద్దకు చేరుకున్నది. కుమార్ ఆటోను కారు డ్రైవర్ వాడుతున్నాడని అతని బంధువులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు కీలక మలుపు తిరిగింది.

## రాష్ట్రాభివృద్ధికి వెన్నుముక సింగరేణి

మందమర్రి డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):

బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికే తలమానికంగా నిలిచి రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి కాలరీస్ కంపెనీ వెన్నెముకగా నిలుస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కార్మికులకు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

## అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు
## దరఖాస్తు చేస్తే తిరస్కరించాం: సీపీ

మెదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ సందర్భంగా... అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ప్రజలకు వాహనం పైనుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న వీడియోను కూడా సీపీ విడుదల చేశారు. ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడంలేదా? అని వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఈ కేసులో న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. తొక్కిసలాట వేళ... థియేటర్ లో ఉన్న అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఆ రోజున విధుల్లో ఉన్న పోలీసు అధికారులతోనూ సీపీ తన ప్రెస్ మీట్లో మాట్లాడించారు. అక్కడున్న రెండు థియేటర్లకు ఒకటే ఎంట్రీ, ఎగ్జిట్ ఉన్నందున అల్లు అర్జున్ ను రావొద్దని చెప్పామని ఓ పోలీసు అధికారి స్పష్టం చేశారు. ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో తాను కూడా చనిపోతానేమో అనుకున్నానని వెల్లడించారు. తొక్కిసలాట విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ కు తెలియజేశామని... ఓ మహిళ చనిపోయింది, బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని చెప్పామని వివరించారు. కానీ, అల్లు అర్జున్ వద్దకు మేం వెళ్లేందుకు ఆ మేనజర్ ఒప్పుకోలేదని స్పష్టం చేశారు. అల్లు అర్జున్ అక్కడ్నించి వెళ్లిపోకుంటే పరిస్థితి చేయి దాటిపోతుందని చెప్పామని, అయినప్పటికీ వినిపించుకోలేదని, సినిమా మొత్తం చూసి వెళ్లడానికే అల్లు అర్జున్ నిర్ణయించుకున్నారని ఆరోపించారు. దాంతో, డీసీపీ వెళ్లి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారని ఆ పోలీసు అధికారి వెల్లడించారు.

## ముఖ్యమంత్రికి అల్లు అర్జున్
## వెంటనే క్షమాపణ చెప్పాలి: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):

టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నిన్న ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడుతున్నారని... బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తన లీగల్ టీమ్ ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.

## నిజామాబాద్ జిల్లాను
## వైద్య సేవల హబ్‌గా తీర్చిదిద్దాలి

మెదటిపేజీ తరువాయి

నిర్మించిన ఎం.సీ.హెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభోత్సవాలు చేశారు. అందుబాటులోకి వచ్చిన నూతన వైద్య సేవలను పరిశీలించి, వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కోటీ 56 లక్షల రూపాయల వ్యయంతో రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. నిజామాబాద్‌లోని జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. రోగులను పలకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.
అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వైద్య సేవల స్థితిగతులపై వివిధ విభాగాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో విభాగం వారీగా జీజీహెచ్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకనూ అవసరమైన సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వైద్య పరికరాల ఆవశ్యకత గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ మంత్రి దృష్టికి తెచ్చారు. సదుపాయాలను మెరుగుపరుస్తూ, ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సమీక్షలో పాల్గొన్న జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, రాకేష్ రెడ్డి తదితరులు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు.

## అల్లు అర్జున్ ఎపిసోడ్..
## బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

మెదటిపేజీ తరువాయి

అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటని బండి సంజయ్ కుమార్ అన్నారు.ఎంఐఎంతో కలిసి పక్కా ప్రణాళిక ప్రకారం పవిత్రమైన అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ అని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచిందని విమర్శించారు. ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్‌కు అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తుంటే ఏనాడైనా పరామర్శించారా అని ప్రశ్నించారు .హాస్టళ్లలో పురుగుల అన్నం తిని, పాముకాటుకు గురై నిత్యం చనిపోతుంటే మీరెన్నడైనా బాధ్యత వహించారా అని నిలదీశారు. మీకో న్యాయం.... ఇతరులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను వీడాలని హితవు పలికారు. లేనిపక్షంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వికారాబాద్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన ఏ ఎన్ ఎం బృందం మరియుసిఐటియు వికారాబాద్ జిల్లా నాయకులు

- కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం లా అందరి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
- ప్రభుత్వం నిర్వహించే పరీక్షను రద్దు చేయాలి




**వికారాబాద్,డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఏ ఎన్ ఎం లా బృందం సిఐటియు వికారాబాద్ జిల్లా నాయకులు మెమొరాండం ఇవ్వడం జరిగింది మీ న్యాయమైన సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిస్తానాని స్పీకర్ అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ వికారాబాద్ కు స్పీకర్ వచ్చిన సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మెమొరాండం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నిర్వహించే ఎగ్జామ్స్ రద్దు చేయాలని , విధులు నిర్వహిస్తున్న ఏ ఎన్ ఎం అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రమోషన్స్ ఇవ్వాలని, ఈ కాంగ్రెస్ గతంలో సిఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అసెంబ్లీలో చర్చించి జి ఓ ఇవ్వాలి.ప్రభుత్వం నిర్వహించే ఏఎన్ఎంల ఎగ్జామ్ ను వెంటనే రద్దు చేయాలని అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని సిఐటియు యూనియన్ గా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లీలావతి మాట్లాడుతూ సిఎం గతంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేనిచో రేవంత్ రెడ్డి ఇల్లు అసెంబ్లీ ముట్టడిస్తామని మహిళలు ఆగ్రాహం వ్యక్తం మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.మాఏ ఎన్ ఎం లా సమస్యలు పరిష్కరించనిచో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు వెంకటమ్మ,భారతి,సువాసిని, మంజుల,స్రవంతి,రజియా, పద్మ, %శ్రీ%సల్మా ,సుజాత,జెసిల స్వరూప,చంద్రకళ, రాములమ్మ,తిరుపతమ్మ, అనిత,యాదమ్మ,మల్లమ్మ, హంస,రోజా తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి గడ్డం వెంకటస్వామి..

- రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్ వెల్లడి



**పెద్దేముల్ డిసెంబర్ 21(ప్రజాక్షేత్రం):**

నిరుపేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పేదల పక్షపాతి గడ్డం వెంకటస్వామి అని టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని, పెద్దేముల్ శాఖ గ్రంథాలయం ఆవరణలో వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రియాజ్,గ్రంథ పాలకుడు కృష్ణ మాట్లాడుతూ... వెంకటస్వామి భారత స్వాతంత్ర సంగ్రామం నుంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు ఎన్నో లాటి దెబ్బలు తిని, నిరోధాలు నిర్బంధాలు చెవిచూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ.. రాజకీయా బీష్ముడిగా పేరు తెచ్చుకున్నారు అని వెల్లడించారు. అపారమైన సామాజిక స్పృహతో అనేక ఉద్యమాలలో పాలుపంచుకుంటూ సమ సమాజ నిర్మాణానికి ఇటుకలుగా మారారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నర్సింహులు, గ్రంథ పాలకుడు కృష్ణ, గ్రతలాయ పాటకులు అనిల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- ప్రిన్సిపల్ శోభారాణి



**శంకర్ పల్లి డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజ్ శంకరపల్లిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆన్లైన్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆమె న ా చి ం చా ర ు . జనవరి 6వ తేదీ నుంచి ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.ఆరవ తరగతిలో చేరే వారు కొత్తగా ప్రవేశాలు కల్పించడంతో పాటు ఏడు నుంచి పది తరగతుల్లోని ఖాళీ సీట్ల ప్రకారంగా ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల కోసం %htpp://telanganaams.cgg. gov% ఇం వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ చేసుకోవాలని, జనవరి 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు అప్లై చేసుకోవాలన్నారు. ప్రవేశాల కోసం ఓసి విద్యార్థులు రూ.200 బీసి, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు రూ. 125 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రాత పరీక్ష 13 ఏప్రిల్ 2025 జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# పెబ్బేరు జాతీయ రహదారి దోపిడీ దొంగల అరెస్ట్

- 7 లక్షల విలువ గల బంగారం, 3 మొబైల్స్,2 బైక్స్ స్వాధీనం
- దోపిడీ జరిగిన క్షణాల్లోనే సమాచారం అందుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లిన ఎస్పీ గిరిధర్
- ఎస్పీ గిరిధర్ తో పాటు ప్రత్యేక టీంను అభినందించిన మల్టీజోన్-11 ఐజి సత్యనారాయణ



**వనపర్తి డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

పెబ్బేరు దగ్గర 44వ జాతీయ రహదారి పక్కన నిలిపిన వాహనంపై ఈనెల 18న దోపిడీ దొంగలు దాడి చేసి బంగారం ఎత్తుకెళ్లిన దుండగులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మల్టీ జోన్-11 ఐజి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంఘటన వివరాలను వెల్లడించారు. జగిత్యాల జిల్లాకు చెందిన ఓ




కుటుంబం తీర్థ యాత్రల పేరిట తిరుపతి, అరుణాచలం వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించి తిరుగు ప్రయాణంలో భాగంగా పెబ్బేరు సమీపంలోని జాతీయ రహదారి పక్కన డ్రైవర్ సంతోష్ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తమ వాహనాన్ని నిలిపి నిద్రకు ఉపక్రమించారు. అదే సమయంలో కారుకు అతి దగ్గరలో రెండు చెరుకు ట్రాక్టర్లను నిలిపి ట్రాక్టర్ డ్రైవర్లతోపాటు మరో నలుగురు ద్విచక్ర వాహనాలపై వచ్చి నిద్రిస్తున్న వారిపై రాళ్లు కర్రలతో దాడి చేసి బంగారం, మొబైల్స్ దొంగిలించుకుని వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడిన పర్యాటకుల ఆర్తనాధాలతో జాతీయ రహదారిపై వెళ్లే వారు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అదే సమయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు సమాచారం అందగానే ఆయన హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులను అప్రమత్తం చేసి టెక్నికల్ టీం, క్లూస్ టీం లను రంగంలోకి దింపి తీవ్ర స్థాయిలో విచారణ ప్రారంభించారు. పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీమ్ లు తమదైన శైలిలో విచారణ ప్రారంభించడంతో రెండు రోజుల వ్యవధి లోనే నిందితులను గుర్తించి ఈనెల అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులు మహారాష్ట్ర కు చెందిన బద్రి గజానంద్ పింపాలే, శ్రీరామ్ శివాజీ షిండే, సచిన్ సంతోష్ షిండే, సంజయ్ పవర్ లను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరూ పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నిందితుల నుంచి బంగారు ఆభరణాలు, మూడు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు కలిపి మొత్తం 7 లక్షల విలువ ఉంటుందని అన్నారు. అనంతరం ఎస్పి రావుల గిరిధర్ స్పందించిన తీరుపై ఐజి సత్యనారాయణ ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ప్రత్యేక టీంకు నేతృత్వం వహించిన పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుల్ నరసింహా భాస్కర్ నవీన్ గౌడ్ లను అభినందించి నగదు రివార్డును అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట సిఐ రాంబాబు, వనపర్తి సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు వెళ్లాలి

- డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలో కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్తులో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులైన తెలంగాణ ఎలక్ట్రిసిటీ నియంత్రణ కమిషన్ చైర్మన్ జస్టిస్ దేవరాజుల నాగార్జున, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఇదే కళాశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత స్థాయికి ఎదిగిన ఆర్ జె డి రాజేంద్ర సింగ్, గద్వాల అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సహా పలువురు తమ సహచర పూర్వ విద్యార్థులతో కలిసి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కళాశాల పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి " సమాజంలో బాధ్యత కలిగిన పౌరులం అంటూ".. సమాజ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తమకు విద్యా బుద్దులు నేర్పి ఉన్నత స్థాయికి చేర్చిన తమ గురువులకు ఘనంగా సన్మానించారు. కళాశాల స్థాపనకు కీలకమైన వ్యక్తి టైపు కృష్ణయ్య కూతురు సరళ ను, అప్పటి వనపర్తి ఎమ్మెల్యే జయరాములు కుమారుడు శ్రీనివాసులు ను, మరో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య కుమార్తె జయంతి లను వేదికపైకి ఆహ్వానించి సన్మానించారు. చాలాకాలం తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు కలుసుకున్న సందర్భంగా ఆత్మీయంగా పలకరించుకున్నారు. సరదాగా ముచ్చటించుకుని, ఒకరితో ఒకరు సెల్ఫీలు దిగారు. తాము కాలేజీలో చదువుకున్న రోజులని ఈ సందర్భంగా గుర్తు చేసుకొని ఆనందంలో మునిగితేలారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి పట్టణం విద్యాపర్తిగా పేరు గాంచిందని చెప్పారు. 1974లో స్థాపించిన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిందని, ఇక్కడ చదువుకున్న వారు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్తులో కళాశాలకు, వనపర్తికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల అభివృద్ధికి, అదేవిధంగా కళాశాలలో ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ గా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థిగా తనవంతుగా లక్ష రూపాయల విరాళం ఇస్తున్నానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, సభాధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరరావు, ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్, పూర్వ విద్యార్థులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించిన రవాణాశాఖ మంత్రి

**మద్దిలపాలెం,డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**



విశాఖ తూర్పు నియోజక వర్గం పరిధి మద్దిలపాలెం లో గల విశాఖ పట్నం డిపోలో ఆదివారం జరిగిన ఆర్టీసీ కొత్తబస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువ జన క్రీడా మరియు రవాణా శాఖామాత్యులు గౌ. మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర కోశాది కారి పి.వి.వి.మోహన్ విశాఖ జిల్లా కమిటీ ఆద్వ ర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట.డి.పి. రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు గౌ.పల్లా శ్రీనివాసరావు పార్వతీ పురం ఎం ఎల్ ఎ జోనల్ చైర్మన్ దోన్ను దొర విశాఖ జాయింట్ కలెక్టర్ యన్.యం.యు సత్కరిం చడం జరిగింది. సమావేశంలో పలువురు నైపుణ్యత సాధించిన ఉద్యోగులులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం రాష్ట్ర కోశాధికారి పి.వి.వి.మోహన్ ఆర్టీసీ ఉద్యోగులకు నైట్ ఔట్ అలవెన్సులు పరిమితిలేని గ్రాట్యు టీ ఇప్పించడంలో కృషి చేసిన రవాణాశాఖా మంత్రికి కృతజ్ఞత లు తెలిపారు.తదుపరి పి.వి.వి. మోహన్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ డంలో నిరంతరం కృషి చేసే రాష్ట్ర అధ్యక్షులు పి.వి. రమణా రెడ్డి ప్రధాన కార్యదర్శి వై. శ్రీని వాసరావు ఉద్యోగులకు నైట్ ఔట్ అలవెన్సులు పరిమితి లేని గ్రాట్యుటీ కోసం ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి అమలు చేయిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గతంలో ఆర్టీసీలో ఉండే కార్పొరేట్ వైద్య సౌకర్యం అమలుకు రాష్ట్ర కమిటీ ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.సురేష్ నాయుడు రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు బి. నీలకంఠం గండి రామకృష్ణ జిల్లా చైర్మన్ ప్రాన్ డివిజన్ కార్యదర్శి ఎ.కె.శివాజీ గాజువాక అధ్యక్ష కార్యదర్శులు పి. శంకరరావు నీలకంఠం వాల్తేర్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.వసంత రావు పి.జి.పతి సింహాచలం స్టీల్ సిటీ కార్యదర్శులు జె.యస్.యన్.రాజు సాయిరాం మద్దిలపాలెం డిపో అధ్యక్ష కార్యదర్శులు చిన్నా యం.,ఈశ్వరరావు ఆ డిపోల కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**వనపర్తి డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

వనపర్తి పట్టణ కేంద్రంలోని మారెమ్మ కుంట హెబ్రోన్ చర్చి నందు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు మరియు వనపర్తి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల. ఆంజనేయులు మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ మార్గం నందు ప్రతి ఒక్కరూ నడవాలని మరియు కుల,మత, వర్గ, బేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వం చాటే సంప్రదాయం మన దేశ ప్రజలదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు జిల్లా, ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు ,జిల్లా ప్రచార కార్యదర్శి విగ్నేశ్వర చారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గొర్ల శైలన్ కుమార్ , కెశపోగు సామెల్ పాల్గొని క్రైస్తవ సోదరులకు సెమీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా భేషరతుగా క్షమాపణ చెప్పాలి

## - ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, అలాగే ఆయన్ను కేబినెట్ పదవి నుంచి తప్పించాలని నాగర్కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలు డిమాండ్ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లుబీఆర్ఎస్ తన పదేళ్ల కాలంలో రైతుబంధు నిధులను రియల్ ఎస్టేట్ భూములకు, స్టేట్ హైవే, నేషనల్ హైవే, గుట్టలు, రాళ్లు రప్పలపై రూ.22వేల కోట్లు రైతులకు వ్యతిరేకంగా రైతు బంధు పేరుతో ఇచ్చారని, వారి ముగ్గురి పైన కేసు వేయాలని మల్లురవి డిమాండు చేశారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ప్రతిపక్షంలోకి వచ్చి ఒక్క సంవత్సరం అయ్యిందన్న విషయాన్ని మరచిపోయి కేటీఆర్, హరీశ్ రావులు ఇంకా తామే అధికారంలో ఉన్నామన్న ఊహలో మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల మాఫీ చేసిందని, గతంలో వారు రూ.లక్ష మాఫీ అని నాలుగైదు కంతుల్లో వేస్తే అవి వడ్డీలకే సరిపోయాయని దుయ్యబట్టారు. 64 సంవత్సరాల ఏలుబడిలో రూ.70వేల కోట్ల అప్పుతో రిచ్ స్టేట్ గా తెలంగాణను బీఆర్ఎస్ కు అప్పగిస్తే రూ.712 కోట్ల అప్పులు చేసి ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. అధికారం వచ్చిన తర్వాత రూ.72వేల కోట్ల వడ్డీ కట్టామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, వడ్డీ కట్టేది లేకుంటే ఇచ్చిన హామీల మేరకు తులం బంగారం, మహిళలకు రూ.2500లు తదితర పథకాలను వెంటనే అమలు చేసేవారమని, త్వరలోనే వాటినీ నెరవేరుస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దిగజారడానికి బీఆర్ఎస్ పాలనే కారణమని పేర్కొన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆలూర్ మల్లన్న రెండవ జాతర

**నిజామాబాద్ డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో ఉన్న కండేరాయుడు మల్లయ్య రెండవ జాతరను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఉదయం పాలాభిషేకం ప్రత్యేక పూజలు స్వామివారికి చేసి అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కండేరాయుడు మల్లయ్యను దర్శించుకున్నారు. మల్లన్నకు పసుపు కొమ్ములతో అలాగే గర్భగుడిలో పూల తొట్లెలూ,నైవేద్యం స్వామి వారికి సమర్పిస్తారు. చుట్టుపక్కల భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బోనాలు తీసి వారి కోరికలను కోరుకుంటారు. సాయంత్రం షిడి ను గుడి చుట్టూ లాగుతారు.రథోత్సవం జరిగేటప్పుడు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వీక్షిస్తారు. గ్రామాభివృద్ధి కమిటీ మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించాము ఆదివారంతో ఉత్సవాలను





ముగించుకుందామని తెలిపారు.ఈ కండేరాయుడు మల్లయ్య జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బార్ల ముత్యం రెడ్డి,ఉపాధ్యక్షులు తిర్మాన్ పల్లి నవనీత్,క్యాషియర్ కేశ్ పల్లి గంగారెడ్డి,కామని సుమన్,ప్రధాన కార్యదర్శి గంధం రాములు,జాన్,సభ్యులు కళ్లెం మల్లేష్,రాజేందర్,భాస్కర్,గంగారెడ్డి,అశోక్,రఘుపతి,సాగర్ అలాగే భక్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లా క్రీడలలో గోల్డ్ మెడల్స్ సాధించిన కొండకల్ గ్రామ వాసి వరుణ్ గౌడ్

- కొండకల్ గ్రామ పేరును నిలబెట్టిన గౌండ్ల లక్ష్మణ్ కుమారుడు వరుణ్ గౌడ్
- విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభను చాటాలి అంటున్న లక్ష్మణ్ గౌడ్




**శంకర్ పల్లి డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

కొండకల్ గ్రామానికి చెందిన గౌండ్ల లక్ష్మణ్ గౌడ్ కల్పన దంపతుల చిన్న కుమారుడు వరుణ్ గౌడ్, సీఎం కప్ క్రీడలలో డిస్కస్ త్రో మరియు షాట్పుట్ విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించి గ్రామం యొక్క పేరు వెలుగులో నిలిపాడు. జిల్లా స్థాయి క్రీడలలో కూడా వరుణ్ తన ప్రతిభను ప్రదర్శించి, గోల్డ్ మెడల్స్ సాధించాడు. ఈ విజయంపై తల్లిదండ్రులు గౌండ్ల లక్ష్మణ్ గౌడ్ మరియు కల్పన గౌడ్ ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. వరుణ్ గౌడ్ గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా గ్రామప్రజలు అతని విజయంపై శుభాకాంక్షలు తెలిపారు.

## సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ




**పటాన్ చెరువు డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

సనాతన హిందూ ధర్మ జాగృ తి సేవా సంస్థ శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహాదేవ స్వామీజీ మహాదేవ మఠం వారు నిర్వ హించిన సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ నా దేశం నా ధర్మం సనాతన హిందూ ధర్మ జాగృతి సేవా సంస్థ మరియు అన్ని సనాతన హిందూధర్మిక సేవా సంస్థల సంఘాల అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి మరియు వివిధ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చి రాణి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లు..

- వచ్చిరాని వైద్యంతో అన్ని రోగాలకు ఒకే చికిత్స..
- తనిఖీ చేయని సంబంధిత అధికారులు







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్22( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధలూరు గ్రామంలో, మరియు ఆయా గ్రామాలలో సుమారుగా ఊరుకో ఆర్ఎంపీ డాక్టర్ ఉన్నట్లు మండల పరిధిలోని ప్రజలు తెలిపారు. వికారాబాద్ మండల పరిధిలోని ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్ఎంపీ డాక్టర్ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి కానీ ఎంబిబిఎస్ డాక్టర్ దగ్గరికి కానీ పంపించాలి కానీ ప్రస్తుతం ఉన్న ఆర్ఎంపీ డాక్టర్లు చిన్న వ్యాధి మొదలుకొని పెద్ద వ్యాధుల వరకు వాళ్లే వైద్యం చేస్తున్నట్లు కొంతమంది ప్రజలు ఆరోపించారు. అనారోగ్యం ఎక్కువై తీవ్ర దశకు దాల్చినప్పుడు మెరుగైన వైద్యం కోసం ఆర్ఎంపీ డాక్టర్ కు అనుకూలంగాఉన్న ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు వైద్యం పైన అవగాహన లేక డాక్టర్ చెప్పిందే వేదంగా నమ్ముతారు కాబట్టి వారు ఏమి చెప్పినా వినాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్ఎంపి డాక్టర్ వద్ద చికిత్స చేసుకుంటుండగా అనారోగ్యం కోల్పోకుండా పలుమార్లు ఆసుపత్రి చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపించారు. మండల కేంద్రంలోనే కాకుండా మండల పరిధిలో ఉన్న గ్రామాలలో కూడా ఆర్.ఎం.పి డాక్టర్లు ఏం చేస్తున్నారో తెలుసుకోలేని పరిస్థితిలో సంబంధిత అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ ఆర్.ఎం.పి చేయాల్సిన చికిత్స కాకుండా ఎంబీబీఎస్ డాక్టర్ చేయాల్సిన చికిత్సను కూడా అందిస్తున్న సందర్భాలు లేకపోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వికారాబాద్ మండల, పరిధి లో సిద్దులూరు గ్రామంలో ఉన్నటువంటి ఆర్.ఎం.పి డాక్టర్ చిన్నపిల్లలకు సైతం వైద్యం చేస్తున్నాడు. దేవుని తర్వాత నమ్మేది డాక్టర్ నే కాబట్టి నిజమైన డాక్టరు అందుబాటులో ఉండే విధంగా వైద్య సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని గ్రామాలలోని ప్రజలకు న్యాయం చేకూర్చాలని కోరారు.

# నేమాని కృష్ణ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎంపీ సానా సతీష్‌కు ఘన స్వాగతం

**ప్రత్తిపాడు, డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

కూటమి ప్రభుత్వం ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ నుండి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసి కాకినాడ జిల్లాకు విచ్చేసిన సానా సతీష్ కు లక్ష్మి ఇన్ఫ్రా కాన్ అధినేత నేమాని కృష్ణ రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిని ఆనుకుని కత్తిపూడిలో ఉన్న గెస్ట్ హౌస్ వద్ద భారీ గజమాల వేసి పూల నీరాజనాలతో ఘన స్వాగతం పలికారు.ముందుగా ప్రత్తిపాడు నుండి నేమాని కృష్ణ రాజశేఖర్ పిలుపుమేరకు ఆయన అభిమానులు ప్రత్తిపాడు నుండి టిడిపి నాయకుడు పత్రి రమణ ఆధ్వర్యంలో మోటార్ సైకిళ్లతో కత్తిపూడి నుండి కాకినాడ వరకు భారీ ర్యాలీగా వెళ్లి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సాధారణ స్థాయి నుండి ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదిగి రాజ్యసభ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసి జిల్లాకు వస్తున్న సానా సతీష్ కు ఆయన మిత్రుడు నేమాని కృష్ణ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడంలో తాము పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సానా సతీష్ ఫౌండేషన్




ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసిన సతీష్ లాంటి వ్యక్తి ఎంపీగా ఎన్నిక కావడంతో ఆయన సొంత జిల్లా కాకినాడకి మరెన్నో సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పత్రి రమణ సైన్యం హుషారుగా కనిపించి సందడి చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ కృష్ణ రాజశేఖర్ సానా సతీష్ కి పరిచయం చేశారు.

# వెయ్యి గొంతులు

- లక్ష డప్పులు' ప్రదర్శన విజయవంతం చేయండి
- డప్పోల్ల రమేష్



**సంగారెడ్డి డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోరుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 03.02.2025 న హైదరాబాదులో జరుపతలపెట్టిన 'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' మహా ప్రదర్శన విజయవంతం చేయాలని 'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి డప్పోల్ల రమేష్ మాదిగ కోరారు. ఆదివారం సింగూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మాదిగ జాతి బిడ్డలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి మాదిగలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు సంకన డప్పు వేసుకుని హైదరాబాద్ తరలి రావాలన్నారు. కవులు కళాకారులు విద్యావంతులు నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా జనవరి మూడవ తారీఖు నుండి ఫిబ్రవరి మూడు వరకు నెల రోజుల పాటు రథయాత్ర నిర్వహిస్తామన్నారు. ముప్పై ఏళ్ల దండోరా పోరాటం ఫలితంగా ఆగస్టు ఒకటిన భారత సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ద్వారా వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అన్నారు. వర్గీకరణ అమలును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ లేకుండా జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్ర స్థాయిలో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్లె సంజీవయ్య, చౌటకూర్ కృష్ణ, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి డప్పు అశోక్ ప్రముఖ రచయితలు సొన్నాయిల బాలరాజు, అమృత్ బండారి, కోవూరి నర్సింలు మరియు ఎమ్మార్పీఎస్ చౌటకూర్ మండల ఇంచార్జి ఎర్రోళ్ల రమేష్ భూమకోల్ల లింగం, శివన్నోల్ల గణపతి, నాగులపల్లి శ్రీహరి, ఏర్పుల రాజేందర్, శ్రీకాంత్, శ్రావణ్, బొర్రా లక్ష్మన్, బురుకల శివకుమార్, దిగంబర్, డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులుగా శివ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి



**మొయినాబాద్ డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ గ్రామంలో బిజెపి గ్రామస్థాయి నూతన బూత్ కమిటీ కార్యవర్గమును ఎన్నుకున్నారు. 164 బూత్ కమిటీ అధ్యక్షులుగా రేనట్ల శివ గౌడు,165 బూత్ కమిటీ అధ్యక్షులుగా పటేల్ శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి బూత్ కమిటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు గడపగడపకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఓటర్లకు వివరించి లబ్ధిదారులకు అందేలా చూడాలని అన్నారు. బూత్ ఇంచార్జ్ సుధీంద్ర మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలను ఓటర్లకు వివరించాలని అన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత రాకుండా చూడాల్సిన బాధ్యత బూత్ అధ్యక్షులది అని అన్నారు. నూతన బూత్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ ఇంచార్జ్ చిలుకూరి సుధీంద్ర, బీజేవైఎం ప్రశాంత్, గ్రామ మాజీ ఉపసర్పంచులు శిరీష శివశంకర్, మాడి మాధవరెడ్డి, మాజీ వార్డు సభ్యులు వడ్డే యాదయ్య,మొయిన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, గ్రామస్థాయి బిజెపి కార్యకర్తలు,నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వెర్తి గ్రామ బిజెపి బూతు అధ్యక్షులుగా అసిరెడ్డి గారి నాగిరెడ్డి



**శంకర్ పల్లి డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

ఎల్వెర్తి గ్రామ బిజెపి బూతు అధ్యక్షులుగా అసిరెడ్డి గారి నాగిరెడ్డి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. శంకర్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, ఉపాధ్య క్షులు, బూత్ ఇన్చార్జి బండమీది వెంకటేష్ లు నాగిరెడ్డికి ఆదివారం పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన భారీ స్థాయిలో బూతు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బూత్ కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతమవుతుందన్నారు. కార్యక్రమంలో సత్యం రెడ్డి, యాద య్య, సురేష్, శ్రీనివాస్ గౌడ్, మహిపాల్ రెడ్డి, రమేష్ చారి, లక్ష్మయ్య చారి, నర్సింలు, బుచ్చిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, హనుమయ్య, దేవయ్య, చందిప్ప గ్రామ 85వ బూత్‌లో సత్యనారాయణ, మాణిక్ ప్రభు, రమేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దారుణం..

## - పార్లమెంట్‌లో చర్చ జరగాల్సిందే!




**హైదరాబాద్ డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

బీజేపీ డిక్టేటర్ లా వ్యవహరిస్తుందని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన గాంధీభవన్ లో మాట్లాడుతూ.. అంబేద్కర్ పై అమిత్? షా వ్యాఖ్యలు దారుణమన్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. దీనిపై చర్చ జరగాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశా అన్నారు. హౌస్ లో అమిత్ షా మాట్లాడినా తీరు దేశమంతా గమనించిందన్నారు. అంబేద్కర్ పై ఏదో రకంగా బురదజల్లే ప్రయత్నం బీజేపీ చేసిందన్నారు. రాజ్యసభ సభ్యులు అందరూ అప్పుడే దాని తీవ్రంగా ఖండిచామన్నారు. రాజ్యాంగం ఇచ్చిన పవర్ దేశం లో నివసించే ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. ఎస్సీ,బీసీ, మైనార్టీలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పోరాటం చేస్తుంటే, బీజేపీ దాన్ని అడ్డుకుంటుందన్నారు.మిత్ షా వెంటనే భారత దేశ ప్రజలు కి క్షమాపణ చెప్పి పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా రాజ్యాంగం మార్పులు చేసుకునే అవకాశం అంబేద్కర్ కల్పించారన్నారు. స్వాతంత్రం పూర్వం ఎందరు పాలించినా.. సమాన హక్కులు ప్రజలకు లేవన్నారు. గొప్ప రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అవమానించే విధంగా కేంద్ర హోం మంత్రి మాట్లాడటం సరికాదన్నారు. ఇక సంధ్య థియేటర్ ఘటనలో వాస్తవాలను సీఎం వివరించారన్నారు. మానవత్వంతో ఆలోచించాల్సిన పరిస్థితులు కాంట్రవర్సీ చేస్తున్నారన్నారు. యాక్టర్ గా సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారనేది ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని వెల్లడించారు.

# సినిమా చూసేందుకు వచ్చి.. ఎందుకు పబ్లిసిటీ?



**హైదరాబాద్ డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

అల్లు అర్జున్ నిజ జీవితంలోనూ హీరోగా వ్యవహరించాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన అసెంబ్లీలోని సీఎల్పీ కార్యాలయంలో మాట్లాడుతూ.. సినిమా చూసేందుకు వచ్చిన అల్లు అర్జున్, ఎందుకు పబ్లిసిటీ చేశారు? అంటూ నిలదీశారు. పబ్లిక్ ఎక్కువగా ఉన్నదని తెలిసినా, హడావిడి చేశారన్నారు. ప్రత్యేక్షమైన, పరోక్షంగా జరిగిన.. తప్పిదం జరిగితే మానవత్వంతో ఆదుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. రేవతి చనిపోగా, ఆమె కొడుకు శ్రీతేజ్ చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారన్నారు. సినిమా చూసేందుకు వచ్చిన హీరో ఎవరికి కనబడకుండా పబ్లిసిటీ లేకుండా వెళ్లిపోయి ఉంటే బాగుండునని వివరించారు. అభిమానం చూపుతున్నారని విచ్చలవిడిగా రెచ్చిపోయి, రోడ్ షో చేయడంతోనే తొక్కిసలాట జరిగిందన్నారు. చేసిన తప్పును సమర్థించుకోకుండా సరిదిద్దుకుంటే సరిపోయేదన్నారు. పైగా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి, మళ్లీ హీరో ఇజం చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రేవతి చనిపోయి 11 రోజులు గడుస్తున్నా, కనీసం పరామర్శించ లేదన్నారు. ఓ చిత్ర నటుడుకు ఇలాంటి ఆటిట్యూడ్ సరికాదన్నారు.

# వెన్నా శివ ఆధ్వర్యంలో ఎంపీ సానా సతీష్‌కు ఘన స్వాగతం

**ప్రత్తిపాడు డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణస్వీకారం అనంతరం మొదటిసారిగా రాష్ట్రానికి విచ్చేసిన గౌరవ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రవేశించగానే శంఖవరం మండలం





కత్తిపూడి గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ ఆధ్వర్యంలో భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం అశేష జనవాహిని మధ్య కత్తిపూడి నుండి కాకినాడ వరకు దారి పొడవునా పలుచోట్ల ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఎన్డీయే కూటమి శ్రేణులు,అభిమానులు తదితరులు పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

# క్రైస్తవము అంటేనే కృతజ్ఞతకు చిహ్నం




**విశాఖపట్నం, డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

డాక్టర్ ఎల్.బి.కాలేజీ లో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్లో బి వి ఫౌండషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ ..ఇంటర్నషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ IARF సంస్థల ఆధ్వర్యం లో క్రిష్ మస్ వేడుకల సందర్బంగా సర్వ మత సామరస్య ము అంశం పై సదస్సు నిర్వహించారు. తొలుత సర్వమ త ప్రార్ధర్నలు మరియు ముఖ్య అతిధి DCL chief General Manager Cptn.S.Divakar కేక్ కట్ చేసి సదస్సు ప్రారంభించారు సదస్సుకు IARF చైర్మన్ నరవ ప్రకాశ రావు అధ్యక్షత వహించారు ముఖ్య అతిధి మాట్లాడుతూ క్రైస్తవం అంటేనే కృత్షతకు చిహ్నమని ఆ విదంగా ప్రతి క్రైస్తవుడు సమాజంలో మంచి మనసు కలిగి ఉండాలని తెలిపారు దయ..కరుణ. సేవ.ప్రేమ. క్షమ. సర్వజనీయ.అంశాలని అన్ని దేశాలు అనుసరించ దగినవని దేశ అభివృద్ధి శాంతి పై ఆధారపడి ఉందన్న సంగతిగమనించాలని క్రీస్తు బోధనలు ఆచరిస్తే యుద్దాలు నివారించ గల మని ..అన్నారు వక్తలు డాక్టర్ సత్యమూర్తి. ..డాక్టర్ ప్రజ్ఞాన్.కుమార్ డాక్టర్.మున్నిరి. .ప్రజాహిత బ్రహ్మకుమారి ప్రతినిధి..రమా మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఎక్కువమంది.క్రీస్తు మతాన్ని.ఆచరిస్తున్నారని ఆ విదంగా యుద్దాల నివారణకు అందరు సమిష్టిగా కృషి చేయాలని.క్రీస్తు బోధనలు అనుసరనీయమని.అన్నారు తరువాత అతిధి.ని. గ్యాపికతో సత్కరించారు ఈ.సమావేశం లో ఉషారాణి .జోగా రావు డాక్టర్ గౌరీ డాక్టర్.బెనర్జీ డ్ర.సీతల్ శ్రీమతి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**వలిగొండ డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హైదరాబాదులోని బాగ్లింగంపల్లి ఓంకార్ భవన్ లో ఆదివారం తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు డోలకు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి
ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్య మకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తా నా యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల రాంరెడ్డి కోశాధికారి చంద్ర ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫ ర్ వివిధ జిల్లాల కళాకారులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు



**వలిగొండ డిసెంబర్ 22(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 -1999 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సిల్వర్ జూబ్లీ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆటపాటలతో సరదాగా రోజంతా గడిపారు. చదువుకునే రోజులలో సరదాగా జరిగిన కొన్ని సంఘటనలు, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం స్నేహితులంతా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్డ్ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న యాజమాన్యాలు, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ ఆమోదం



**అమరావతి, డిసెంబర్ 22 (ప్రజాక్షేత్రం):**

జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జయ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న యాజమాన్యం, ఆదివారం మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయంలో పౌర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయ్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సంజయ్ రెడ్డి మాట్లాడుతూ....యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న యాజమాన్యం, మరియు ఆయా ఛానెల్స్ లో వర్కింగ్ జర్నలిస్టులు గా ఉన్న వారందరూ గతంలో అనేక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలలో వివిధ హోదాలలో కొనసాగినవారని, ఆ అనుభవంతో అన్ని పర్మిషన్లను పొంది యూట్యూబ్ ద్వారా న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించిన వారని, జర్నలిజంలో పూర్తి అవగాహనతో స్వచ్ఛందంగా సేవలు చేస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందివ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో మంత్రి కోలుసు పార్థసారథి ముఖ్యమంత్రి కి తెలియజేస్తాను అని తెలుపగా, జయ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు విశాఖ నందు వినతి పత్రం ఇచ్చామని, తన కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వారికి, మీకు అధికారిక నివేదిక ఇచ్చారని, తెలిపారు.తక్షణమే స్పందించిన మంత్రి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పౌర సమాచార శాఖలకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కార్యవర్గ కమిటీ సభ్యులు, యూట్యూబ్ న్యూస్ చానల్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆలూర్ మల్లన్న రెండవ జాతర



**నిజామాబాద్, డిసెంబర్22(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో ఉన్న కండేరాయుడు మల్లయ్య రెండవ జాతరను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఉదయం పాలాభిషేకం ప్రత్యేక పూజలు స్వామివారికి చేసి అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కండేరాయుడు మల్లయ్యను దర్శించుకున్నారు. మల్లన్నకు పసుపు కొమ్ములతో అలాగే గర్భగుడిలో పూల తొట్లెలూ,నైవేద్యం స్వామి వారికి సమర్పిస్తారు. చుట్టుపక్కల భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బోనాలు తీసి వారి కోరికలను కోరుకుంటారు.సాయంత్రం షిడి ను గుడి చుట్టూ లాగుతారు.రథోత్సవం జరిగేటప్పుడు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వీక్షిస్తారు. గ్రామాభివృద్ధి కమిటీ మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించాము ఆదివారంతో ఉత్సవాలను ముగించుకుందామని తెలిపారు.ఈ కండేరాయుడు మల్లయ్య జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బార్ల ముత్యం రెడ్డి, ఉపాధ్యక్షులు తిర్మాన్ పల్లి నవనీత్,క్యాషియర్ కేశ్ పల్లి గంగారెడ్డి, కామని సుమన్,ప్రధాన కార్యదర్శి గంధం రాములు,జాన్, సభ్యులు కళ్లెం మల్లేష్,రాజేందర్,భాస్కర్, గంగారెడ్డి,అశోక్, రఘుపతి, సాగర్ అలాగే భక్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.